# సాతాను శక్తులను బంధించుట.... - 07

1) ఓ సాతానా, నజరేయుడైన యేసు నామంలో నీ క్రియలను బంధించుచున్నాము. ఆమేన్..

2) ప్రతి విధమైన అపవాది తంత్రములు నజరేయుడైన యేసు నామంలో లయపరచబడును గాక! ఆమేన్

3) జీవము కలిగిన దేవుని సంఘమునకు విరోధముగా పనిచేసే ప్రతి విధమైన దురాత్మ శక్తులను, మానవుల శక్తులను, మానవాతీతమైన శక్తులను యేసునామమున బంధించుచున్నాము. ఆమేన్

4) సువార్తకు వ్యతిరేఖముగా పనిచేసే యుగసంబంధమైన దేవతా శక్తులు యేసునామంలో బంధించబడును గాక. ఆమేన్

5) ఓ ఆదిఘట సర్పమా, నజరేయుడైన యేసు నామమున క్రీస్తుసంఘ పాదముల క్రింద నిన్ను చితుకద్రొక్కుచున్నాము. ఆమేన్

6) దేవుని బిడ్డలను రోగములచేతను, వ్యాధులచేతను, ఆర్థిక ఇబ్బందుల చేతను బాధపెట్టుచున్న దురాత్మలారా, బలహీనపరచు ఆత్మలారా! యేసుక్రీస్తు నామమున మిమ్ములను బంధించుచున్నాము. ఆమేన్..

7) దేవుని సేవకులను, దేవుని సేవకుల కుటుంబములను అభివృద్ధి చెందకుండా అడ్డంకులు కలుగజేస్తున్న ఓ సాతాన, నజరేయుడైన యేసు నామంలో నీ కుతంత్రములను బంధించుచున్నాము. ఆమేన్..

8) జీవముకలిగిన దేవుని సంఘము అభివృద్ధి చెందకుండా, విస్తరించకుండా, ఫలించకుండా!
అడ్డంకులను, ఆటంకములను కలుగజేస్తున్న అపవాదివైనా ఓ సాతానా, నీ క్రియలను బంధించి తరిమికొడుచున్నాము. ఆమేన్

9) దేవుని పిల్లలకు విరోధముగాను, సంఘమునకు విరోధముగాను చేయబడిన ప్రతి విధమైన చేతబడి శక్తులు, మంత్ర తంత్ర శక్తులు యేసు నామములో బంధించబడి త్రిప్పి కొట్టబడును గాక! ఆమేన్

10) సాతానా, నీ రాజ్యమును యేసు నామములో కూలద్రోయుచున్నాము. ఆమేన్..

11) అబద్ధ ప్రవక్తల యొక్క దుర్బోధలు యేసు నామంలో బంధించబడును గాక! ఆమేన్..

12) క్రీస్తు విరోధుల క్రియలు, వారి నోళ్ళు యేసు నామములో మూయబడును గాక! ఆమేన్..

13) అపవాదివైన సాతానా, నీవు ఎల్లప్పుడూయి సంఘములో గాని, ఎల్లప్పుడూయి పరిచర్యలో గాని ఇక మీదట ఎన్నటెన్నటికి నీవు గాని, నీ అనుచరులు గాని పనిచేయకుండా ఉందురు గాక, అని యేసు నామములో నీకాజ్ఞాపించుచున్నాము. ఆమేన్..

14) ఓ సాతాన, నంద్యాల పట్టణమును, నంద్యాల మండలమును, నంద్యాల జిల్లా ప్రాంతములో నీవు ఎక్కడెక్కడ ప్రజలను మోసగించుచున్నావో, పాపములోనికి ఆకర్షించుచున్నావో, ఏ ఏ ప్రదేశములలో ప్రజలను బానిసలుగా చేసుకొని జారత్వమును, వ్యభిచారమును, అల్లరితో కూడిన ఆటపాటలను జరిగించుచున్నావో, ఆ ప్రదేశములన్నింటిని యేసుక్రీస్తు పరిశుద్ధ నామములో బంధించి నీ శక్తులన్నింటిని నిర్వీర్యయోగము చేస్తున్నాము. ఆమేన్..

15) ఓ దుష్ట సాతానా, ఎవరెవరిని ధూమపానమునకును, మద్యపానమునకును, పాన్ పరాగ్ గుట్కాలకును మరి ఇతర వ్యసనములకును గురిచేసి నీ బానిసలుగా చేసుకొనియున్నావో వారందరికీ నీ కబంధహస్తాముల నుండి యేసు రక్తము ద్వారా యేసు నామములో విడుదలను ప్రకటించుచున్నాము. యేసు నామములో ఆమేన్...

యేసు రక్తమే జయం! ప్రభు యేసు రక్తమే జయం! సిలువ రక్తమే విజయం!
సాతాను రాజ్యము లయం!
యేసు నామములోనే సాతాను రాజ్యం లయం లయం!
ఆమేన్... ఆమేన్.. ఆమేన్...

సమకూర్పు:
దైవజనులు డా.. ఇమ్మానుయేలు సన్నిధి, ఎల్లప్పుడూయి.